


2 లో

## నేడు కొప్పుకొండపై ఉప దేవాలయాల శంకుస్థాపన

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 11 ఆదివారం సంపుటి : 28 సంచిక : 192


# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు

### - జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్




అగ్ని న్యూస్,మార్కాపురం: సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ దామోదర్ హెచ్చరించారు. టిడిపి స్టేట్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరి గోన చెన్నకేశవులు, గిద్దలూరు నియోజకవర్గం ఫేస్బుక్ పేజీ లో ఈనెల 7 వ తేదిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అనుచిత ఫోటోలు పోస్ట్ చేసినట్లు ఫిర్యాదు ఇచ్చారు.దీనిపై కంభం పోలీస్ లు క్రైమ్ నెం 124/2024 యు/ఎస్ 196 బి ఎస్ ఎస్ సెక్షన్ 67 ఐ టి యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి, సదరు అనుచిత ఫోటోలు పోస్ట్ చేసిన వారిని గుర్తించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం ఎస్ డి పి ఓ బాలసుందరరావు ఐ టి కోర్ సి ఐ సూర్యనారాయణల పర్యవేక్షణలో కంభం సిఐ జె రామకోటయ్య, కంభం ఎస్సై పి రాజేష్ లు రెండు బృందాలు గా ఏర్పడి ఐటి కోర్ టీం యొక్క సాంకేతికత ఆధారంగా అనుచిత పోస్ట్ చేసిన వ్యక్తిని గుర్తించి వారికి వాట్సప్ ద్వారా నోటీసు అందజేశారు. కేసు నమోదు చేసిన 24 గంటలలో ముద్దాయిని గుర్తించి నోటీసు సర్వ్ చేసినందుకు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా అనుచితమైన విషయాల ద్వారా రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయవద్దని జిల్లా ఎస్పీ అన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లను గుర్తించలేమని అనుకుంటే పొరపాటు పడినట్లేనని, నిబంధనల్ని ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లాఎస్పీ హెచ్చరించారు.మారు పేర్లతో ఉన్న అకౌంట్ లు ఎవరికీ తెలీదని అనుకోవడం పొరపాటని, ఫేక్ అకౌంట్స్ ను పట్టుకోలేమని అనుకోవద్దని, ఫేక్ అకౌంట్స్ ను నడిపే వారిని పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వాటిని నడిపే వారితో పాటు ప్రోత్సహించే వారిపైనా చర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియా వేదికగా సమాజంలోని వ్యక్తులపై, సంస్థలపై గాని తప్పుడు రెచ్చగొట్టే ఆరోపణలు, పోస్ట్ లుచేసినా.. అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సాప్ , ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్ లో పోస్ట్ చేసినా, వాటిని షేర్ చేసినా తగిన చర్యలు తప్పవన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత సోషల్ మీడియాను పాజిటివ్ గా ఉపయోగించుకోవాలన్నారు.

## వైకాపా సీనియర్ నాయకులు పోలయ్య మృతి







### - నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు


అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని చింతగుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంగమూరి పోలయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. శనివారం ఆయన మృతదేహాన్ని మార్కాపురం మండలం లోని చింత గుంట కు తరలించారు.యాదవ సామాజిక వర్గానికి చెందిన పోలయ్య సామాజిక వర్గ సేవా కార్యక్రమంలో విశేషంగా పాల్గొంటూ,మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కేపీ కొండారెడ్డి కి ముఖ్యమైన అనుచరునిగా గుర్తింపు పొందారు. పోలయ్య సతీమణి మార్కాపురం మండల ఎంపీపీ గా కూడా పనిచేసిరాజకీయంగా గుర్తింపు పొందారు. పోలయ్య మృతి

2 లో

## సంచలనం సృష్టించిన గుప్త నిధుల తవ్వకాలు

### - గుట్టురట్టు చేసిన పోలీసులు





అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో ఉన్న శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవస్థానం సమీపంలో గల పాతకాలపు రైస్ మిల్లులో గుప్తనిధుల తవ్వకాలు సంచలనం సృష్టించాయి. మార్కాపురం గ్రామీణ ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్,తన సిబ్బందితో ఆకస్మికంగా ఆ ప్రాంతంలో దాడి జరిపి గుప్తనిధుల తవ్వకాల్లో నిమగ్నమైన 11 మందిని అరెస్ట్ చేయడం సంచలనంగా మారింది. పట్టణంలోని అల్లూరి పోలేరమ్మ దేవస్థానంవద్ద పురాతనమైన రైస్ మిల్ లోపలి భాగంలో 11 మంది వ్యక్తులు గుప్త నిధుల కోసం త్రవ్వడం ప్రారంభించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి వారిని అదుపు లోకి తీసుకున్నారు. త్రవ్వే క్రమంలో ముందుగా అక్కడ పూజలు చేసిన ఆనవాలు

2 లో

## నేడు కొప్పుకొండపై ఉప దేవాలయాల శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని కొప్పుకొండపై ఉప దేవాలయాల శంకుస్థాపన నేటి ఉదయం జరుగుతుందని దేవస్థాన కమిటీతెలిపింది. ఎర్రగొండపాలెం పట్టణంలోని కొప్పుకొండపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఉప ఆలయాలు విఘ్నేశ్వర,సరస్వతీ మాత, లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలకు శంకుస్థాపన, అనంతరం శ్రీనివాస కళ్యాణం జరుగుతుందని కమిటీ తెలిపింది.ఆదివారం ఉదయం 7 గంటలకు భగవత్ ప్రార్ధన, సంకల్పం, విష్వక్సేనా ఆరాధన, ఉదయం 7.30 గంటలకు వాసుదేవపుణ్యాహ వచనం, దీక్షారాధన, ఉదయం 8 గంటలకు నవగ్రహ మండపారాధన,ఉదయం 9 18 గంటలకు శ్రీ వాస్తు పురుషదారు పంచామృత స్నాపన, భూమి పూజ, ఉదయం 10 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం, ఉదయం 11.45 కు నివేదన,మంగళ నీరాజనం, దీక్షావిమోచనం,ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వినియోగం,మధ్యాహం 12 గంటలకు అన్న సంతర్పణ జరుగుతుందని కమిటీ తెలిపింది.భక్తాదులందరు పూజా కార్యక్రమాల్లో పాల్గొని, తీర్థప్రసాదాల ను స్వీకరించి, స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కమిటీ వారు కోరారు.

## సంచలనం సృష్టించిన గుప్త నిధుల తవ్వకాలు

మొదటి పేజీ తరువాయి

కూడా కనిపించాయి. పోలీసుల అదుపులో దర్శి మండలం చీకటి గల పాలెం గ్రామానికి చెందిన జమ్ములమూడి సురేష్, చౌటపాలెం గ్రామానికి చెందిన రాచపూడి బాబు, దొనకొండ మండలం మంగినపూడి గ్రామానికి చెందిన ఆశీర్వాదం, వినుకొండ మండలం ఏలూరు గ్రామానికి చెందిన కాశయ్య, దొనకొండ మండలం కొచ్చర్లకోట గ్రామానికి చెందిన వినుకొండ యోబు, త్రిపురాంతకం మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన చిలకపాటి వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వీర చెన్నయ్య, కొనకనమిట్ల మండలం వెలిగండ్ల గ్రామానికి చెందిన సుధాకర్, దర్శి మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన రాచపుడి తిరుపాలు, చౌటపాలెం గ్రామానికి చెందిన మరియ దాసు లు ఉన్నారు. వారిని విచారించి ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారు అనే విషయం తేలుస్తామని గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ తెలిపారు.

## వైకాపా సీనియర్ నాయకులు పోలయ్య మృతి

మొదటి పేజీ తరువాయి

విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు,మార్కాపురం మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు కే పి కొండారెడ్డిలు, పోలయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లోబిసి సంఘం నాయకులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. యాదవ సామాజిక వర్గం పెద్ద దిక్కును కోల్పోయిందని టిడిపి సీనియర్ నాయకులు, యాదవ సామాజిక వర్గ ప్రతినిధి, కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.పోలయ్య అంత్యక్రియలు నేటి ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని పి ఎల్ పి యాదవ్ తెలిపారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## వేద పాఠశాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పల్నాడు జిల్లా శిరిగిరిపాడు గ్రామంలో ఉన్న పుల్లాభట్ల జగన్నాదశాస్త్రి వేద పాఠశాలలో రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఉన్న పేద బ్రాహ్మణ పిల్లలకు వేదాలను నేర్పించి , వారి భవిష్యత్తుకు బంగారు బాట చేస్తున్న ఆ పాఠశాల నిర్వాహకులకు, విద్యార్థులకు యర్రగొండపాలెం 1977-78 10 వ తరగతి విద్యార్థులు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.కలర్స్ గ్రూపు విద్యార్థి అన్నంరాజు మురళీకృష్ణ సుమారు రు.20,000, చైతన్య జ్యోతి ఫైండ్స్ సర్కిల్ సభ్యులు రు. 2,000/- లతో, 300 కేజీల (50 కేజీలు 6 బస్తాలు) బియ్యం, కందిపప్పు, చింత పండు, 15 నూనె ప్యాకెట్లు పాఠశాల నిర్వాహకులు లక్ష్మీనారాయణ శాస్త్రికి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు దాతలు అన్నంరాజు మురళీకృష్ణ, చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు విట్టా కోటేశ్వర్లు, జ్యోతి ప్రసాదరావుకు అభినందనలు తెలిపారు.

## మన్నెవారిపల్లె లో వైభవంగా వనభోజన మహొత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని మన్నెంవారిపల్లె గ్రామంలో వనభోజనం మహొత్సవాలు గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. రామాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వనభోజనం కార్యక్రమానికి బయల్దేరారు. గ్రామంలోని మహిళలు ప్రతి ఒక్కరూ గంప నెత్తిన పెట్టుకొని రాములవారి స్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపుగా గ్రామ శివారులోని పొలాల వద్దకు బయల్దేరి వెళ్లారు. అక్కడే నైవేద్యాలు వండి స్వామికి సమర్పించి గ్రామస్తులందరు కలసి మెలసి సహపంక్తి భోజనాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం యుటిఎఫ్ తో సాధ్యం



అగ్ని న్యూస్, మార్కాపురం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక యుటిఎఫ్ ఆఫీస్ వద్ద స్వర్ణోత్సవాల సందర్భంగా పతాకాన్ని మున్సిపల్ టీచర్స్ కోఆర్డినేటర్ రవికుమార్, పి ప్రభాకర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓవి వీరారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేది ఒక్క యుటిఎఫ్ మాత్రమే అని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం త్వరగా ప్రభుత్వ ఉద్దేశం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి శ్రీరాములు, పెద్దారవీడు మండల అధ్యక్షులు వై పాపయ్య, ప్రధాన కార్యదర్శులు వై ఎలమందరెడ్డి, తర్లపాడు అధ్యక్షులు చంద్రశేఖర్, మార్కాపురం మండలం ప్రధాన కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వెంకట్రావు, ప్రభాకర్, కాసిం పీరా, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ నాయక్, శ్రీను కాశిరెడ్డి రహిమాన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ అరాచకాలపై వైకాపా నిరసన



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: విజయవాడలోని సామాజిక న్యాయ మహాశిల్పం లో కక్షపూరితంగా నామఫలకంలోని అక్షరాలు తొలగింపును ఖండిస్తూ యర్రగొండపాలెం లో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో యర్రగొండపాలెం జెడ్పీటీసీ చెదూరి విజయభాస్కర్ అధ్యక్షతన శనివారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ నాయకులు మూర్తి రెడ్డి, ఉడుముల శ్రీనివాస్ రెడ్డి,దొంతా కిరణ్ గౌడ్, విజయ భాస్కర్, ఓబుల్ రెడ్డి, దళిత సంఘాల నాయకులు,వివిధ సామాజిక వర్గ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బి యస్ నారాయణరెడ్డికి ఉత్తమ సేవా పురస్కార్ అవార్డ్




అగ్ని న్యూస్,మార్కాపురం: ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నంద్యాల జిల్లా నంద్యాల పట్టణానికి చెందిన ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు బి స్వాతి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో స్వచ్ఛందంగా సేవ చేస్తున్న యజమానులను అందరిని గౌరవంగా ఉత్తమ సేవా పురస్కార్ అవార్డ్ తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ డిగ్రీ కాలేజ్ నంద్యాల యాజమాన్యం ప్రగతి, ప్రిన్సిపల్ కె బి వి సుబ్బయ్య, ఆత్మీయ సేవా సంస్థ వ్యవస్థాపకులు బి స్వాతి, నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ శాఖ చైర్మన్ పర్ల దస్తగిరి ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పలు రకాల సేవలు కొనసాగిస్తున్న బిస్వాతిని అభినందించారు.స్వాతి మాట్లాడుతూ మిగులు భోజనాలు పంచటం, రైల్వే స్టేషన్ ముందర నిర్భాగ్యంగాపడి ఉన్న అభాగ్యులకు సేవలు చేస్తూ ఉంటానని తెలిపారు. అలాంటి వారికి సేవ చేయడం నేను భాగ్యంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు మాట్లాడుతూ నేను చేస్తున్నటువంటి సేవలను గుర్తించి నన్ను ఉత్తమ సేవా పురస్కార్ అవార్డ్ తో సన్మానించినందుకు స్వాతి మేడంకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో అనాధ శవాలకు అంత్యక్రియలు, మిగులు భోజనం అభాగ్యులకు అందజేయటం, పేద పిల్లలకు చదువు కోసం సహాయపడడం లాంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నందులకు సత్కరించారన్నారు. ముందు రోజులలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ ద్వారా దాతల సహకారంతో నిరంతరం కొనసాగిస్తామని బి యస్ నారాయణరెడ్డి తెలియజేశారుఈ కార్యక్రమములో సంస్థ సెక్రటరీ బి వెంకటసుబ్బయ్య, ఆపద్బాంధవ సేవా సంస్థ సెక్రటరి సురేష్ కుమార్ విశ్రాంత ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, హెూమియోపతి వైద్యురాలు శశికళ, మూల మఠం ఆలయ చైర్మన్ వెంకటరెడ్డి, శంకర్ఎద్దుల, పెద్ద శేషమ్మ, అనాదాశ్రమము వ్యవస్థాపకులు నాగేంద్ర, సుబ్బారాయుడు తదితర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పాల్గొన్నారు

## వెలుగులోకి పురాతన శాసనాలు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: విజయనగర సామ్రాజ్య కాలం నాటి పురాతన శాసనాలు జిల్లాలో వెలుగులోకి వచ్చాయి.యర్రగొండపాలెం మండలంపాలుట్ల గ్రామ సమీపంలో రెండవ దేవరాయల కాలం నాటి శాసనాన్ని స్థానికులు గుర్తించారు.ఈ శాసనం నల్లమల అడవిలో ఉన్న నంది స్తంభానికి నాలుగువైపులా చెక్కబడి ఉంది. ఎన్ని సంవత్సరాల క్రితం శాసనం అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

11 ఆదివారం, ఆగష్టు 2024

# గుండ్లకమ్మ ప్రాజెక్టుకు జలకళ



అగ్ని న్యూస్, ఒంగోలు: తూర్పు ప్రకాశానికి గుండె వంటిది గుండ్లకమ్మ జలాశయం. మద్దిపాడు మండలం మల్లవరంలోని ఈ ప్రాజెక్టు ను వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. మరమ్మతులూ చేయించకుండా గేట్లు కొట్టుకుపోయి నీరంతా వృథాగా సముద్రం పాల్జేసి ఎండబెట్టింది. తెదేపా కూటమి ప్రభుత్వం రాకతో ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయి. దాదాపు రెండేళ్ల తర్వాత 1.8 టీఎంసీల నీటితో నింపేలా చర్యలు చేపట్టింది. మూడు రోజుల క్రితం నాగార్జున సాగర్ జలాలను మళ్లించింది. నిర్వహణ పనుల్లో భాగంగా గేట్లకు ఇబ్బంది రాకుండా కొత్తవి ఏర్పాటు, పాత వాటికి మరమ్మతులు, స్టాప్లక్ల అమరిక పనులు శరవేగంగా సాగుతున్నాయి.గుండ్లకమ్మ నదిపై 3.8 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన జలాశయాన్ని 2008లో ప్రారంభించారు.మద్దిపాడు, చీమకుర్తి, సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, కొరిశపాడు ఇంకొల్లు, జె.పంగులూరు, చినగంజాం, ఒంగోలు మండలాల్లోని దాదాపు 23 లక్షల మంది తాగు నీటికి ఇదే ఆధారం. జలాశయం ఎడమ కాలువ కింద 50 వేలు, కుడి కాలువ కింద 30 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇటీవల అమరావతిలో నీటి పారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో గుండ్లకమ్మ జలాశయంపై సమీక్షించారు. నాగార్జున సాగర్ నీటిని విడుదల చేసి నింపాలని కోరారు. ఆ మేరకు ఈ నెల 7 నుంచి గుండ్లకమ్మకు 2,600 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. మరో మూడు రోజుల్లో జలాశయం 1.8 టీఎంసీలతో కళకళలాడనుంది.

# ప్రజలకు అందుబాటులో బిజెపి మంత్రులు



**- రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ఆగస్టు 15న వారధి ప్రారంభం**

**- వివరాలు వెల్లడించిన జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి**

అగ్ని న్యూస్, ఒంగోలు: భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు సౌలభ్యం కోసం బిజెపి రాష్ట్ర నాయకులు చరిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం జరిగినదని ప్రకాశంజిల్లా బిజేపి అధ్యక్షులు పివి శివారెడ్డి తెలిపారు. అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ శాసనసభ సభ్యులు, మంత్రులు, కేంద్ర మంత్రులు, ఎంపీలు రాష్ట్ర కార్యాలయంలో ప్రజలకు,కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు ఆగస్టు 15 నుండి శ్రీకారం చుట్టారని తెలిపారు.ఈనెల 15 తారీకు నుండి రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎవరెవరు ఏ రోజున ఉండే విధంగా టైం షెడ్యూలు విడుదల చేయడం జరిగినదని వివరించారు. నాయకులకు, కార్యకర్తలకు అనుసంధానంగా ఉన్న ఈ కార్యక్రమానికి వారధి గా నామకరణ చేశారని తెలిపారు.వారధి వివరాలను తెలుపుతూ బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ప్రతి నెలలో మొదటి సోమవారం, మూడవ సోమవారం అందుబాటులో ఉంటారని, శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ప్రతి నెలలో నాల్గవ సోమవారం, నాల్గవ మంగళవారం అందుబాటులో ఉంటారని,ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రతి నెలలో మొదటి మంగళవారం, మూడవ మంగళవారం అందుబాటులో ఉంటారని తెలిపారు.శాసన సభ్యులు సుజనా చౌదరి ప్రతి నెలలో మొదటి బుధవారం ,రెండవ బుధవారం అందుబాటులో ఉంటారని,శాసన సభ్యులు ఈశ్వర రావు ప్రతి నెలలో మూడవ బుధవారం, మూడవ గురువారం అందుబాటులో ఉంటారని,శాసన సభ్యులు కామినేని శ్రీనివాసరావు ప్రతి నెలలో మొదటి గురువారం, రెండవ గురువారం అందుబాటులో ఉంటారని తెలిపారు.శాసన సభ్యులు విష్ణు కుమార్ రాజు ప్రతి నెలలో నాల్గవ బుధవారం,నాల్గవ గురువారం అందుబాటులో ఉంటారని, ఎంపి సీఎం రమేష్ ప్రతి నెలలో మొదటి శుక్రవారం,రెండవ శుక్రవారం అందుబాటులో ఉంటారని,శాసన సభ్యులు ఆది నారాయణ రెడ్డి ప్రతి నెలలో మూడవ శుక్రవారం, మూడవ శనివారం అందుబాటులో ఉంటారని,శాసన సభ్యులు పార్థసారధి ప్రతి నెలలో నాల్గవ శుక్రవారం, నాల్గవ శనివారం అందుబాటులో ఉంటారని శివారెడ్డి తెలిపారు.కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రతి నెలలో మొదటి శనివారం, రెండవ శనివారం అందుబాటులో ఉంటారని,జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు ప్రతి నెలలో రెండవ సోమవారం, రెండవ మంగళవారం అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజలు, కార్యకర్తలు తమ నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ వారధి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి తెలిపారు.

# నిస్వార్థ సేవకుడు కుప్ప స్వామి విగ్రహావిష్కరణ చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు





అగ్ని న్యూస్, బాపట్ల: నిస్వార్థ సేవకుడు విద్యా దాత, జాగర్లమూడి కుప్ప స్వామి చౌదరి అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. శనివారం కారంచేడుగ్రామంలో జాగర్లమూడి కుప్ప స్వామి చౌదరి విగ్రహావిష్కరణ మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ ముప్పవరపు వెంకయ్య నాయుడు , ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు లతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యావేత్తగా కుప్ప స్వామి చౌదరి దేశంలోనే మన ప్రాంతానికి కారంచేడుకు మంచి గుర్తింపు తీసుకు వచ్చారన్నారు. సమాజ అభివృద్ధికి తన వంతు కర్తవ్యం గా విశేష సేవలందించారన్నారు.పదవి పదిమంది మేలు కోసమని, తోటివారికి సాయపడటమే జీవిత పరమార్థమని నమ్మి నిరూపించిన మహానుభావుడని కొనియాడారు. 1928 లో ప్రపథమంగా గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షులుగా ఎన్నుకొనబడి '8' సంవత్సరాలు తిరుగులేకుండా తమ సేవలనందించారన్నారు. 1920 నుండి 1937 వరకు మద్రాసు రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా పనిచేశారన్నారు.పరులకు సేవ చేయాలనే దృక్పథంతో పనిచేసిన మంచి మనిషి కుప్ప స్వామి అని కొనియాడారు.ఆయన ఆశయాలను పుణికి పుచ్చుకున్న వారి వారసులు విద్యా వ్యాప్తికి సమాజ అభివృద్ధికి తమ వంతుగా పాటుపడడం అభినందనీయమన్నారు. ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


### దగ్గుబాటి ఆత్మీయ పలకరింపు...

కారంచేడు పర్యటనకు వచ్చిన సందర్భంగా కుప్ప స్వామి విగ్రహావిష్కరణలో మాజీ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరి దంపతులు ఎమ్మెల్యే ఏలూరిని ఆత్మీయంగా పలకరించారు.ఒకే వేదికపై ఇరువురు మధ్య సాగిన సంభాషణ అందరిని ఆకట్టుకుంది. అనంతరం దగ్గుబాటి దంపతుల ఆహ్వానం మేరకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో కలిసి వారి నివాసానికి వెళ్లి తేనీటి విందు స్వీకరించారు.

# వయనాడ్ బాధితులను పరామర్శించిన ప్రధాని మోడీ



వయనాడ్: ప్రకృతి విలయంతో తల్లడిల్లిన వయనాడ్లో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం పర్యటించారు.కొండచరియలువిరిగిపడిన ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించిన ఆయన.. అక్కడి పునరావాస కేంద్రంలో తలదాచుకున్న వారితోపాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రధాని మోదీ వెంట కేరళ సీఎం పినరయి విజయన్ తదితరులు ఉన్నారు. వయనాడ్లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 300 మంది మృతి చెందినవిషయం తెలిసిందే.



## కేరళకు కేంద్రం అండ

ప్రకృతి విలయంతో అల్లకల్లోలంగా మారిన వయనాడ్లో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేరళకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిధుల కొరత లేకుండా చూస్తామన్నారు.వయనాడ్లో పర్యటించిన అనంతరం అక్కడి పరిస్థితిపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి ప్రధాని అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కేరళకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. “కొండచరియలు విరిగిపడిన అదే రోజు సీఎం పినరయి విజయన్ తో మాట్లాడాను. ప్రకృతి విలయంలో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తు సాధారణమైనది కాదు. వేల కుటుంబాల కలలు కల్లలుగా మారాయి. అక్కడి పరిస్థితిని చూశాను. బాధితులను కలిశా. మృతుల కుటుంబాలకు కేంద్రం అండగా ఉంది. అక్కడి పరిస్థితి మెరుగు పడేందుకు మా సర్కార్ కృషి చేస్తుంది” అని మోదీ పేర్కొన్నారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth

11 ఆదివారం , ఆగష్టు 2024

# ఆకర్షణీయ డిపాజిట్ పథకాలు తేవాలి

## - బ్యాంకులకు నిర్మలా సీతారామన్ సూచన

అగ్ని న్యూస్, న్యూఢిల్లీ

ఆకర్షణీయమైన పథకాలు తీసుకురావాలని బ్యాంకులకు నిర్మలా సీతారామన్ సూచించారు. బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుతున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులకు కీలక సూచన చేశారు. ప్రజల నుంచి డిపాజిట్లను ఆకర్షించడానికి వినూత్న ఉత్పత్తులను తీసుకురావాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బోర్డు సమావేశం అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. రుణాలకు, డిపాజిట్లకు సమతూకం ఉండాలన్నారు. డిపాజిట్ల సేకరణ విషయంపై బ్యాంకులు దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ అన్నారు. తద్వారా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా సమకూర్చాలన్నారు. అప్పుడే డిపాజిట్లకు, రుణాలకు మధ్య ఉన్న అంతరం తగ్గుతుందన్నారు. ఇందులో భాగంగా వినూత్న, ఆకర్షణీయ డిపాజిట్ పథకాలను తీసుకురావాలని బ్యాంకులకు సూచించారు. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సైతం దీనిపై మాట్లాడారు. వడ్డీ రేట్లను డీ రెగ్యులేట్ చేశామని, బ్యాంకులు సొంతంగా డిపాజిట్లను పెంచుకోవడానికి రేట్లను పెంచుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో బ్యాంకులకు ఆ స్వేచ్ఛ ఉందన్నారు. ఇటీవల ఆర్బీఐ ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంలోనూ డిపాజిట్ల అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే.











Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)